# భవన నిర్మాణాలకు ప్రీకాస్టు విధానం దోహదం

**కానూరు, న్యూస్‌టుడే:** రాజధాని అమరావతిలో భవన నిర్మాణాలు జరగడంలో ప్రీకాస్టు విధానం ఎంతో దోహదపడుతుందని ఏపీ ఎకనామిక్ బోర్డు వైస్ ఛైర్మన్ టక్కర్ అన్నారు. శుక్రవారం స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ప్రీఇంజినీర్డు స్ట్రక్చర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన పెప్స్ కాన్-2018 జాతీయ సదస్సును జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను సాకారం చేయడం సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. సీఎం సూచనల మేరకు తాము ప్రీకాస్టు విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏపీ టిడ్కో ఛైర్మన్ రామ్‌నాథ్ మాట్లాడుతూ జక్కంపూడిలో మెగా టౌన్‌ను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. సాధ్యమైనంత తొందరగా వీటిని పూర్తి చేస్తామన్నారు. స్మార్టు సిటీల నిర్మాణంలోనూ ప్రీకాస్టు విధానం అమలు చేస్తామన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు పి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ రెండు రోజులపాటు ఈ సదస్సు జరుగుతుందన్నారు. ఇందులో నిర్మాణాలకు సంబంధించిన 40 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ప్రసాదు, క్రెడాయ్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగిస్తున్న ఏపీ ఎకనామిక్ బోర్డు వైస్ ఛైర్మన్ టక్కర్